ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప

ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం కడప పురుషుల మహిళల కేంద్ర కారాగారాలను సందర్శించారు. ప్రిసన్ లీగల్ ఎయిడ్ క్లీనిక్లను కూడా వెళ్లారు. సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఆమె వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాలను, వంటగదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలను సలహాలిచ్చారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రాజరాజేశ్వరరావు, మహిళ కారాగారపు సూపరింటెండెంట్ కృష్ణవేణి, సిబ్బంది, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

- ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే గూండాయాక్ట్
- సేవ్ కడప...సేవ్ ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ఆవిష్కరణ
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప నగరంలోని తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. శనివారం కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (మెయిన్)లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ 2019లో ఉద్దానం సమస్య వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.61.80 కోట్లు కేటాయించారని, అనంతర ప్రభుత్వం సమస్యను పరిష్క రించిందన్నారు. ప్రస్తుతం రూ.45.60 కోట్లు పులివెందుల, రూ.36.56 కోట్లు కర్నూలు తాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని తెలిపారు. రాయలసీమ అత్యధిక గ్రంథాలయాలు వెలసిన నేలని, అవకాశాల సీమగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. మొల్ల, అన్నమయ్య, వేమన, పోతన, పుట్టాపర్తి నారాయణాచార్యులు, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, బల్లారి రాఘవ, కెవి రెడ్డి, ఉయ్యాల వాడ నరసింహారెడ్డి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు నడిచిన సీమ నేలకు పునర్వైభవం తేవాలన్నారు. ఇటువంటి చారిత్రక నేపథ్యం కలిగిన విద్యార్థులు థామస్ ఆల్వా ఎడిసన్, ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆర్.మాధవి కడప కార్పొరేషన్‌కు నరేగా నిధులను మళ్లించాలని చేసిన విజ్ఞప్తికి గ్రామాలకు మాత్రమే నేరుగా నిధులను కేటాయిస్తారని, పట్టణాలకు అమృత్ స్కీమ్‌ల ద్వారా శుద్ధజలాన్ని అందిస్తామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ల పేరుతో వ్యాపారం చేయడంపై విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జడ్పీ సహా ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమి ంచిన వారిపై గూండాయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ అసంపూర్తిగా నిలిచిన కిచెన్ ఆధునికీ కరణకు, ఏటా అవార్డుల ప్రధానోత్సవాలకు తన ట్రస్టు నిధులు కేటాయిస్తానని తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని రూపుమాపవచ్చని చెప్పారు. ఎస్‌పి విద్యాసాగం ్నాయుడు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మాదక ద్రవ్యాల విక్రేతల ఆచూకీ తెలపాలని, అటువంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడిన వారిని వివరాలు తెలపాలన్నారు. వారి స్వస్థతకు మెడికల్ క్యాంపులకు, కౌన్సిలింగ్ ద్వారా దారికి తెస్తామన్నారు. ఎటువంటి భయాం దోళనకు గురికావొద్దని సూచించారు. అనంతరం డిప్యూటీ సిఎంతో కలిసి యాంటీడ్రగ్స్ అవేర్‌నెస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆర్.మాధవి, కృష్ణ చైతన్యరెడ్డి, ఎన్.వరద రాజులరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్ కృష్ణ తేజ, జెసి అతిదిసింగ్, డిఇఓ యు.మీనాక్షి, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, కార్పొరేటర్ సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయుని నాగమణి, పాఠశాలల ఎస్‌ఎంసి చైర్మన్ శైలజ, వందలాది మంది తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ముచ్చటించిన పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - కడప

కడప మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్ మీట్‌లో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ బ్లాకు 6 వ తరగతి సి- సెక్షన్ విద్యార్థులతో శనివారం కాసేపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముచ్చటించారు. ప్రతి బెంచ్ దగ్గరికి వెళ్లి విద్యార్థుల ఆప్యాయంగా పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. చంద్రిక అనే విద్యార్థి వేసిన పవన్ కల్యాణ్ పెన్సిల్ ఆర్ట్‌ను ఆయనకు అందజేయగా దానిపై సంతకం చేసి విద్యార్థికి ఇచ్చారు. పింగళి వెంకయ్య బ్లాక్ 8వ తరగతిలో విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు తయారుచేసిన రైల్వే రోప్ ఎలివేటర్ ప్రాజెక్ట్‌ను ఆయన తిలకించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్లాక్ 10 వ తరగతి డి- సెక్షన్ విద్యార్థులతో ముచ్చటించారు. క్లాస్ రూమ్‌లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. వివిధ ఆటల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. క్లాస్ రూమ్‌లో ఉన్న డిజిటల్ బోర్డును పరిశీలించారు. పదవ తరగతికి చెందిన బాలికలకు క్రికెట్ నెట్స్ లేవని, ప్రాక్టీస్ సరిగా అందడంలేదని తెలుపగా మీ సమస్యను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన రంగోలి ముగ్గులను ఆయన పరిశీలించి వారితో సెల్ఫీలు దిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డు నందు సంతకం చేశారు. 20 ఏళ్లుగా పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా, మండల ఇన్‌ఫర్మేషన్ సిస్టం కో- ఆర్డినేటర్లుగా పనిచేస్తున్నామని, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేయగా..పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

విద్యార్థితో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

కొండెక్కిన కోడి గుడ్డు

- ధర చూస్తే హడల్
- బహిరంగ మార్కెట్లో ఒకొక్కటి రూ.7
- కూరగాయల ధరలతో పోటీగా పెరుగుదల

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కోడిగుడ్డు ధర చూసి సామాన్యులు గుడ్లు తేలేస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రిటైల్ మార్కెట్లో ఒక్కోగుడ్డు రూ.7 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. కోడిగుడ్ల ధరలు కూరగాయల ధరలకు పోటీ పడుతున్నాయని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. నిత్యావసర సరుకులు, ఇతర ఖర్చులు పెరిగిపోతుండడంతో కుటుంబం భారం పెరుగుతోందని అల్లాడిపోతున్నారు. గత ఎడాదితో పోలిస్తే కోడిగుడ్డు ధర అమాంతంగా పెరిగింది. డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా లేక ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. మన రాష్ట్రంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 300 పౌల్ట్రీ ఫారాలు ఉన్నాయి. 1.40 కోట్ల కోళ్ల పెంపకం అవుతోంది. రోజుకు 1.10 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. 40 శాతం మేర గుడ్డు మన రాష్ట్రానికి వినియోగిస్తుండగా, 60 శాతం గుడ్లు ఒడిశా, బిహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. పౌల్ట్రీ పరిశ్రమ నాలుగేళ్లుగా నష్టాల్లో ఉంది. కోళ్లకు వినియోగించే మేత, దాణా ఖర్చులు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో గత రెండేళ్ల నుంచి కోళ్ల ఫారాల్లో నష్టాల కారణంగా కొత్త బ్యాచ్లు వేయడం లేదని.. దీంతో ఉత్పత్తులు తగ్గడంతో ధరలు పెరిగాయని వ్యాపారాలు అంటున్నారు. ఇక రానున్న రోజుల్లో కోడిగుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. చలికాలంలో కోడిగుడ్ల వినియోగం పెరగడం కోడిగుడ్ల ఉత్పత్తి తగ్గడం వంటి కారణాలు మాత్రమే కాకుండా.. క్రిస్మస్, నూతన సంవత్సర సందర్భంగా కేకుల తయారీకి గుడ్లను పెద్ద ఎత్తున వినియోగిస్తున్న క్రమంలోనూ వాటి ధరలు ఆకాశాన్ని అంటే అవకాశం ఉందని వ్యాపార వర్గాల భావిస్తున్నాయి.

దుకాణంలోని గుడ్లు

పెరుగుతున్న డిమాండ్..

అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో భోజన పథకాలు, గురుకుల పాఠశాలలు, వసతిగృహాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో కోడిగుడ్లను విద్యార్థులకు అందిస్తున్నారు. పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో న్యూడిల్స్ బండ్లు పెరగడంతో కోడిగుడ్ల వాడకం పెరిగింది. దీంతో ఇటీవల కోడిగుడ్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేక ధర పెరుగుతుంది.

- దస్తగిరి, కోడిగుడ్ల వ్యాపారి, పులివెందుల

రోజురోజుకూ ధర పెరుగుతోంది..

ప్రస్తుతం కూరగాయలు కొనలేని పరిస్థితి. దీనికితోడు కోడిగుడ్ల ధర రోజురోజుకూ పెరుగుతోంది. గుడ్డు ఒకటి విడిగా దుకాణాల్లో రూ.7. ఇటు కూరగాయలు అటు కోడిగుడ్ల ధరలు పెరగడంతో పేదలు పచ్చడి మెతుకలకు పరిమితమవ్వాల్సి వస్తోంది.

- భవాని, వ్యవసాయ కూలీ, పులివెందుల

విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

చండీఘడ్‌లోని విద్యుత్ డిస్ట్రిబూషన్ కంపెనీలను ప్రయివేట్ వారికి అప్పగించాలన్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ చండీఘడ్‌లో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా కడప నగరంలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో విద్యుత్ భవం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యుఇఇయు యూనియన్ నాయకులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేటీకరణ వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కల్గుతుందని తెలిపారు. ఎమర్జెన్సీ అయిన విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో నష్టాలకు విద్యుత్ ఉద్యోగులు ఏమాత్రం కారణం కాదని చెప్పారు. నష్టాలకు ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలలో ప్రయివేటీకరణ జరిగితే, కాంటాక్ట్ కార్మికులు వెంటనే ఉద్యోగం నుంచి వెళ్లి పోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలకు పోస్టు మంజూరు చేయకుండా ఉద్యోగులను, ఎంఆర్‌పి కార్మికులను, కంప్యూటర్ ఆపరేటర్లను తగ్గించే పని ప్రారంభించే ప్రయత్నం చేస్తారని తెలిపారు. ఉద్యోగులకు పెన్షన్ భద్రత ఉండదని, పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్న హక్కులు కోల్పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇప్పుడే విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో డిస్కం నాయకులు ఎన్.శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, కార్యదర్శి ఎం.వి.చలపతి, డిస్కం నాయకులు బ్రహ్మానంద రెడ్డి, విద్యుత్ భవన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

శిల్పారామాన్ని పరిశీలించిన రాష్ట్ర చైర్మన్ మంజుల

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర శిల్పారామం చైర్మన్ చెరెడ్డి మంజుల శనివారం కడప శిల్పారామం పరిశీలించారు. బోటింగ్, గేమ్స్ జోన్ ఏరియాను చూశారు. వాటి గురించి తెలుసుకున్నారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిల్పారామం అభివృద్ధికి నిధులను సమకూరుస్తామని పేర్కొన్నారు. రిసార్ట్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శిల్పారామం అభివృద్ధికి అన్ని విధాల ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని చెప్పారు. చిన్న పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన పరికరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న స్థలంలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఎఒ శివ ప్రసాద్ రెడ్డికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్‌వైజర్ పి. మధుసూదన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పారామాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర చైర్మన్ మంజుల

చింతకొమ్మదిన్నె : ముగ్గుల పోటీలో విజేతకు బహుమతి అందజేస్తున్న అధికారి

విద్యార్థుల అభ్యున్నతి
తల్లిదండ్రులతోనే సాధ్యం

ప్రజాశక్తి-బద్వేల్

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల పిఎంసి చైర్మన్, విశిష్ట అతిథులుగా బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్, తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసిం హారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ త్ రవికుమార్, వైద్యాధికారులు వినయ్ కుమార్, శరత్ చంద్ర, శ్రీనివాసులు, సంపత్, వెంగయ్య, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కరిముల్లా, స్టాఫ్ సెక్రటరీ రమేష్ రాజా, హాజయ్యారు. పాఠశాలలో అందాల్సిన సౌర్యాలు, మధ్యాహ్న భోజనం మొదలగు వాటిపై తల్లిదండ్రులతో ముఖా ముఖి నిర్వహించారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకర్షించాయి. **గోపవరం :** బద్వేల్ పట్టణం మహమ్మద్‌కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో 'విద్యార్థుల బంగారు భవిష్యత్తు..బడివైపు అడుగులు' అనే కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు పాలకొండు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిథులుగా మండల ఎంఇఒలు చెన్నయ్య, రఘురామిరెడ్డి హాజరై ప్రారంభించారు. మహిళలకు కుర్చీలాట, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియో జకవర్గ మహిళా అధ్యక్షులు మాచుపల్లి లక్ష్మీదేవి, టీచర్లు విజయమ్మ, శ్రీదేవి, పాఠశాల చైర్మన్ ఖాజా, రహమతుల్లా, ఉపాధ్యాయులు సి ప్రభుదాస్, బద్వేలు విజయమ్మ, రాగె శ్రీదేవి, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు. **కాశినాయన :** నరసా పురంలోని ఎపి మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహశీల్దార్ వెంకటసుబ్బయ్య హాజరయ్యారు సమావేశం అనంతరం విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీలు, తాడులాగే పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలోనే భోజనం చేశారు. **చెన్నూరు :** ప్రతి విద్యార్థీ విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపిడిఒ కిరణ్ మోహన్‌రావు అన్నారు. శనివారం పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ వేష ధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పరిమళ, తహశీల్దార్, పాఠశాల కమిటీ చైర్మన్ కస్తూరి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రత్నాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు **చింతకొమ్మదిన్నె :** మండలంలోని 67 పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల మగ్ర అభివృద్ధి గురించి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సైబర్ నేరాలపై మహిళా పోలీస్ చేత వారికి అవగాహన కల్పించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వడ్డించారు. కార్యక్రమాలు మండల స్పెషల్ ఆఫీసర్ చాన్‌బాషా, ఎంపిడిఒ కుళాయిబాబు, తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంఇఒలు వెంకట్రామిరెడ్డి, రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.

విఆర్ఎ కుమార్తెపై
ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రేమించలేదంటూ యువతిపై విచక్షణా రహితంగా దాడి
- బాధితురాలి శరీరంపై 13 కత్తిపోట్లు
- పరారీలో నిందితుడు

ప్రజాశక్తి - వేముల

తనను ప్రేమించలేదనే కారణంతో ప్రేమోన్మాది యువతిపై హత్యాయత్నానికి ఒడిగట్టాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెను కత్తితో పొడిచి దాడి చేశాడు. తీవ్రంగా గాయపడడంతో స్థానికులు చికిత్స నిమి త్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె శరీరంపై 13 కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు గుర్తించి ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ సంఘటన మండలంలోని వి.కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలి తండ్రి కథనం మేరకు.. కొత్తపల్లెకు చెందిన విఆర్ఎ తొలిశాకు భాస్కర్ కుమార్తె షర్మిలపై అదే గ్రామానికి చెందిన కుళాయిప్ప అనే యువకుడు హత్యాయత్నానికి పాల్పడ్డాడు. శనివారం సాయంకాలం యువతి ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన కులాయప్ప అనే యువకుడు కత్తి దాడి చేశాడు. ఆమె తప్పించుకొని చుట్టుపక్కల వారి తెలియజేయగా నిందితుడు పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు వెంటనే పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. షర్మిల శరీరంపై సుమారు 13 కత్తిపోట్లు ఉన్నాయని వైద్యులు గుర్తించి పులివెందులలోనే మెరుగైన చికిత్స కోసం ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేయించారు. హత్యాయత్నానికి పాల్పడిన కుళాయిప్ప కొద్ది రోజులుగా షర్మిలను ప్రేమించాలని వేధించేవాడు. ఆమె తిరస్కరించడంతో ప్రేమించకపోతే చంపుతానని బెదిరించేవాడని, అప్పటికి అమ్మాయి ఒప్పుకోకపోవడంతో కత్తితో దాడి చేసినట్లు బాధితురాలి తండ్రి తెలిపారు. షర్మిల తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హత్యాయత్నం చేసిన కులాయప్ప ప్రస్తుతం పరారిలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

తీవ్రంగా గాయపడిన షర్మిల

ఆత్మీయ సమావేశం నిర్వహించే అర్హత లేదు : వైసిపి

ప్రజాశక్తి - కడప

కూటమి ప్రభుత్వానికి, మరీ ముఖ్యంగా చంద్రబాబుకి పేరెంట్స్ మీటింగ్ పెట్టే నైతిక అర్హత లేదు అని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. కుప్పం స్కూళ్లను కూడా జగన్ అధికారంలోకి వచ్చాక నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేశారని చెప్పారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించరని విమర్శించారు. చంద్రబాబు హయాంలో కార్పొరేట్ పాఠశాలలు విచ్చల విడిగా వెలిశాయన్నారు. కడపకు వచ్చిన పవన్ కల్యాణ్ అమ్మకు వందనం ఎప్పుడిస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. మాధవరెడ్డి, పవన్ కల్యాణ్, లోకేష్ పిల్లలు మాత్రమే ట్యాబ్‌లు వాడాలా? అని ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, షఫీ, కె. బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజాశక్తి- కడప అర్బన్

రాయచోటి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా పని చేస్తూ ఇటీవల తరగతి గదిలోనే కుప్పకూలి పిల్లల చేత దాడికి గురై మరణించిన ఉపాధ్యాయుడు కుటుంబానికి న్యాయం చేయాలని ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు కోరారు. శనివారం ఎన్జీవో హోంలో మీడియాతో మాట్లాడారు. ఎవరైతే ఈ ఘటనలో భాగస్వామిగా ఉన్నారో వారిపై కఠిన శిక్ష విధించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దుర్ఘటన ఇంతవరకు దేశంలోనే ఎక్కడ చోటు చేసుకోలేదని చెప్పారు. ఇది మన రాష్ట్రంలో జరగడం చాలా బాధాకరమని తెలిపారు. కడపకు వచ్చిన ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి న్యాయం చేయమని కోరమన్నారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ టీ. తమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. బాలపుల్లయ్య, నగర అధ్యక్షులు కె. చిన్నయ్య, కార్యదర్శి పి. శైలేశ్వర రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాసన్, కోశాధికారి జె.వి. నాగార్జున, ఉపాధ్యక్షులు డి. పద్మనాభం, క్లాస్ ఫోర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, జానకి పాల్గొన్నారు.

యువత అవసరం పార్టీకి లేదా?

ప్రజాశక్తి - కడప : ఇటీవల నిర్వహించిన కడప లోక్‌సభ ఎన్నికల్లో ముందు ఉండి నడిపించిన యువత అవసరం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదా అని ఆ పార్టీ నేత వెన్నపూస మధు రెడ్డి ఘాటుగా ప్రశ్నించారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. కడప జిల్లా కాంగ్రెస్ నాయకత్వంపై మండిపడ్డారు. జిల్లాలో రెడ్డి, మైనారిటీ సామాజిక వర్గ పరిస్థితి ఏంటని ప్రశ్నిం చారు. పార్టీకి ఎన్నికల సమయంలో కష్టపడిన వారు కావాలా? లేక షో చేసే వాళ్ళు కావాలా ? సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలకు ,కులాలకు,వర్గాలకు అతీతంగా ఉంటుంది అన్నారు. అలాంటిది జిల్లాలో ఒకే ఒక సామాజిక వర్గానికి పట్టం కడుతోంది, ఇది ఏం న్యాయమని అడిగారు. జిల్లా నాయకత్వం అధిష్టానాన్ని మోసం చేస్తోంది అన్నారు.

మధ్యవర్తిత్వం మంచి పద్ధతి

ప్రజాశక్తి - కడప : మధ్యవర్తిత్వం అనేది వివాదాలను పరిష్కరించే మంచి పద్ధతి అని మొదటి అదనపు జిల్లా జడ్జి ఎల్ వెంకటేశ్వరరావు, సీనియర్ సివిల్ జడ్జి, ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని కడప బార్ అసోసియేషన్ హాలులో కడప బార్ అసోసియేషన్ సభ్యులకు, న్యాయవాదులకు మధ్యవర్తిత్వం అనే అంశంపై సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ, ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి, ఇది ఖర్చు, సమయాన్ని ఆదా చేస్తుంది అన్నారు. విభాగం 89 సిపిసి, ఆర్డర్ 1 రూల్ 10. ప్రత్యామ్నాయ వివాదం స్పష్టత, మధ్యవర్తిత్వ నియమాలు 2017, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం, రాజీనామా, ప్రాజెక్ట్ కమిటీ నిబంధనలు 2015, మధ్యవర్తిత్వ చట్టం 2023, సివిల్ ప్రొడక్షన్ కోడ్ 1908 మొదలగు అంశాలను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు, మీడియేషన్ న్యాయవాది చంద్రకాంతమ్మ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పిడికిలి
ప్రజాదృష్టి

జిల్లాలో ఉక్కు ఉద్యమ సెగ రాజుకుంటోంది. ఇటీవల పార్లమెంట్‌లో జనసేన ఎంపీ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీపై వేసిన ప్రశ్నకు నిర్లక్ష్యపు సమాధానం రావడం ఆందోళన కలిగించింది. జిల్లాలోని డివైఎఫ్ఐ, ఉక్కు సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు, ప్రెస్‌మీట్లను కలకలం రేగింది. కేంద్రంలోని ఎన్‌డిఎ 20 ఏళ్ల అనుభవాల్ని పరిశీలిస్తే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే, ఆ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం దగ్గర నుంచి అదనపు ప్రయోజనాలు నెరవేస్తామని హామీ ఇవ్వడం ఎన్నికల ప్రయోజనాల అనంతరం నిమ్మకుండిపోవడం పరిపాటిగా మారింది. ఇందుకు ఉదాహరణగా వాల్తేరు రైల్వే డివిజన్ దగ్గర నుంచి తుంగభద్ర ఎగువ భాగంలోని ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు ఇటువంటి రాజకీయ ప్రయోజనాల ఆధారంగా తీసుకున్నవే కావడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని నీరుగార్చడం పార్లమెంటరీ వ్యవస్థకే సిగ్గుచేటనే సంగతిని విస్మరించడం దురదృష్టకరం. ప్రతిపక్ష ఇండియా తాము అధికారంలోకి వస్తే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తుండగా, అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో ప్రధానపార్టీ బిజెపి మోకాలడ్డుతుండడం ఆందోళనకరం. రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి పార్టీలైన టిడిపి, జనసేన పార్టీ నాయకత్వాలు మిన్నకుండిపోవడం విస్మ యాన్ని కలిగిస్తోంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజానీకం కోరు తోంది. ఇటువంటి అసెంబ్లీ స్థానానికి కూటమి తరుపున బిజెపికి కేటాయించడం, బిజెపి అభ్యర్థిని గెలిపించినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది. ప్రజాకాంక్షలను బిజెపి నిర్లక్ష్యం చేయడంలోని పరస్పరం పోటీపడుతోందనే చెప్పాలి. ఇటువంటి రాజకీయ పార్టీలను ఆదరిస్తే జాతి భవిష్యత్ ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. జిల్లాలో ఐరన్‌ఓర్, డోలమైట్, నికెల్, సున్నపురాయి నిల్వలు పుష్కలముగా కలిగిన ప్రాం తంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ఫీజుబులిటీ పేరుతో నాటకాలు ఆడడం హాస్యాస్పదం. దేశంలో ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ఎటువంటి ముడిసరుకు లేదు. అక్కడ ఫీజుబులిటీ ఉన్నది. ఇక్కడ లేకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. ఐరన్ ఓబర్ 75, 70, 45 శాతం గ్రేడ్లతో కూడిన ఐరన్‌ఓర్, ఇతర ముడిసరకులు కలిగిన ప్రాంతంలో ఏర్పాటు చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇక్కడి నుంచి 150 కి.మీ పరిధిలో ఎయిర్, రైల్వే, పోర్టు లింకుతో కూడిన మౌలిక వసతులు కలిగి ఉన్నప్పటికీ రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం జాతికి చేసుకున్న దురదృష్టకరం. రాయలసీమ సరిహద్దు ప్రాంతమైన బళ్లారి, అనంతపురం సరిహద్దు ప్రాంతంలోని ఓబులాపురం మైన్స్ వంటి నాణ్యమైన మైన్స్ అందుబాటులో ఉన్నప్పటికీ పాలకుల్లో దూరదృష్టి లోపించడం రాష్ట్రానికి, దేశంలోనే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు శాపంగా మారింది. ఇటువంటి రాజకీయ విధానాలను తిరగొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

విచ్చలవిడిగా అనుమతుల్లేని గుడారాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గండికోటలో అనుమతులు లేకుండా గుడారాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కోరారు. ఆ మేరకు శనివారం డిఎస్‌పి వెంకటేశ్వర రావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక ప్రాంతమైన గండికోటలో అనుమతులు లేని టెంట్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయన్నారు. వాటిపై చర్యలు తీసుకొని గండికోటకు వచ్చే పర్యాటకులకు భద్రత కల్పించాలన్నారు. పర్యాటకుల ద్వారా ఈ ప్రాంతం పరోక్షంగా వాణిజ్య పరంగా వ్యాపారాలు జరుగుతూ అభివృద్ధి చెందు తోందన్నారు. పర్యాటకులు అవసరాలను ఆసరా చేసుకొని కొంతమంది అనధికారికంగా టెంట్లు నిర్వహిస్తున్నారని అన్నారు. పర్యాటకులకు భద్రత కూడా అక్కడ కరువైందన్నారు. ఇందుకు డిఎస్‌పి స్పందిస్తూ పర్యాటకుల భద్రత కోసం గట్టి నిఘా చర్యలు చేపడతామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు వంటివి జరిగితే సహించేది లేదని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సురేంద్ర, పుష్పరాజ్, సురేష్, ఎస్‌ఎఫ్ఐ నాయకుడు హుస్సేన్ మియ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని డిఎస్‌పి మురళినాయక్ సూచించారు. జెఎన్‌టియు పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వమించారు. ముఖ్యఅతిథులుగా డిఎస్‌పి బి.మురళి నాయక్, టౌన్ సిఐ టి.నరసింహులు, రూరల్ సీఐ ఎన్.వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసయితే జీవితాలు కోల్పోతారని వివరించారు. విద్యార్థుల జీవితం, ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని వివరించారు. ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా, బంగారు భవిష్యత్తును సుగమం చేసుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.శేష మహేశ్వరమ్మ పాల్గొన్నారు.

డిఎల్ జన్మదినం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - ఖాజీపేట

మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని శనివారం డిఎల్ యువసేన నాయకులు, ఆయన అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీధిలో పలువురు నాయకులు డిఎల్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మునిపాక గ్రామ సమీపంలోని లారెన్స్ వృద్ధాశ్రమంలో మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డిఎల్ అభిమాని, డిఎల్ యువసేన ప్రతినిధి కోటయ్యగారి గురుమోహన్, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కోటయ్యగారి గురప్ప, గురుచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ముద్దనూరు : మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు యువ నాయకులు కటికరెడ్డి గుణవంతరెడ్డి స్థానిక బాలుర ఉన్నత పాఠశాల భోజనశాలలో 200 మంది అయ్యప్ప మాల ధరించిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు .కార్యక్రమంలో మధు నాయుడు పాల్గొన్నారు.

క్రూర జంతువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - లింగాల

క్రూర జంతువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని దళితవాడ ప్రజలు కోరారు. ఆ మేరకు శనివారం వారు ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల లింగాల మండలంలో ఐనాలు వస్తుండడంతో భయందోళనకు గురవుతున్నామన్నారు. ఇంట్లో నుండి బయట రాలేని పరిస్థితి ఉందని తెలిపారు. కాలనీలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయన్నారు. దోమల వృద్ధి నివారణకు ముళ్లకంపలు తొలగింపునకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముళ్లకంపలు తొలగింపునకు ఎంపిడిఒ హామీ ఇచ్చారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు)

మైదుకూరు మండలం వనిపెంట గురుకుల బాలికల పాఠశాల, జడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలలకు పంపిన తర్వాత తమకు సంబంధం లేని విధంగా వ్యవహరించ కూడదన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వెళుతూ విద్యార్థుల నడవడిక ఎలా ఉండేది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైస్ చైర్మన్ షరీఫ్, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లో్త్రా, సుబ్బరాయుడు, విఆర్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ వెంకట రాముడు, ఇస్మాయిల్, కటారి వీరన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడులో..** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు. బద్రిపల్లె ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గుత్తి వీరనారాయణ.. సిద్దారెడ్డిపల్లెలో పాఠశాల కమిటీ చైర్మన్ ఐశ్వర్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ముద్దనూరు : విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తోందన్నారు. ప్రభుత్వం విద్యాశాఖకు రూ.29వేల కోట్లు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు గుణవంతరెడ్డి, తహశీల్దార్ వరదకిషోర్ రెడ్డి, ఎంపిడిఒ ముకుందారెడ్డి, ఎంఇఒ నాగేశ్వర నాయక్, సిఐ దస్తగిరి, హెచ్ఎమ్ రాజబాబు, నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వార్డు సభ్యులు సాగర్ బాబు, దానం, కో-ఆప్షన్ సభ్యులు రహంతుల్లా, మురళీ, నాగరాజు, మధునాయుడు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణంలో బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విద్యార్థులకు యూనిఫామ్, ఆడపిల్లలకు సైకిళ్ళు ఇవ్వబోతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ విద్యార్థుల భవిష్యత్తు గురించి తాపత్రయ పడుతున్నారని వివరించారు. స్థానికంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆది, భూపేష్‌రెడ్డి భోజనం తిన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, మెప్మా పీడీ సురేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణి, సీఐ నరేష్ బాబు, ఎంఈఓ వన్ శివప్రసాద్, వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, కూటమి నాయకులు

జమ్మలమడుగు రూరల్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే వారి జీవితం బంగారు మయం అవుతుందని ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 చంద్రశేఖరరావు, జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వర రావు, అర్బన్ సిఐ లింగప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ కరిమున్నీసా పాల్గొన్నారు.

వేంపల్లె : చదువే ప్రతి విద్యార్థికి పెద్ద అస్తి అని టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువులో పేద, ధనికుడు అనే తేడా ఉండదన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ సంపన్నులే అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు సమావేశంలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఎంఇఓ స్టాలిన్, ఎంపిడిఓ కుళాయమ్మ, సింగారెడ్డి నరసింహారెడ్డి, టిడిపి నేతలు వేమా కుమార్, డక్కా రమేష్, జబిబుల్లా, మహమ్మద్ ఇనాయతుల్లా, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

లింగాల : పిల్లల బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకునేందుకు ఉన్నత ఆలోచనలతో ముందడుగు వేయాలని ఇప్పట్ల అంబేద్కర్ బాలయోగి బాలికల కళాశాల ప్రిన్సిపల్ సత్యవతమ్మ అన్నారు ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి రమాదేవి, ఎస్ఐ మధుసుధన్ రావు, ఎపిఒ గంగరాజు పాల్గొన్నారు

చక్రాయపేట : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత వారి ప్రవర్తన తల్లిదండ్రులు గమనించాలని ఎస్ఐ బివి కృష్ణయ్య పేర్కొన్నారు. చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజులు సమావేశం నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు, మహదేవపల్లె జిల్లా ప్రస్తుత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, నాగల గట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంజీవ్‌కుమార్, చిలేకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిట్టా రమణ సమావేశాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల టిడిపి ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వర్ రెడ్డి, సురభి ఉపసర్పంచ్ దాసరి ఆంజనేయులు, తహశీల్దార్ పి విజయకుమారి, ఎంపీడీవో బి రాజశేఖర్‌రెడ్డి, పలువురు అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : ప్రతి విద్యార్థి అభ్యున్నతిలో వారి తల్లిదండ్రుల బాధ్యత ఎంతో కీలకమని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి పేర్కొన్నారు. నిడివెలగల సమీపంలోని కస్తూర్బా పాఠశాలలో మెగా పేటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురుదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ఆక్సిజన్ శాతాన్ని పెంచాలి

ప్రజాశక్తి - చాపాడు

మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పరిసరాల్లో ఆక్సిజన్ శాతాన్ని పెంచాలని బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఒ మల్లేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో డాక్టర్ ఓబులేసు, డాక్టర్ రాజేష్ కుమార్, సర్పంచ్ ఆంజనమ్మ ఆధ్వర్యంలో శనివారం కొబ్బరి మొక్కలను నాటే కార్యక్రమాన్ని మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విరివిగా రకరకాల మొక్కలు కానుగ, వేప వంటివి నాటాలన్నారు. అనంతరం నరహరిపురం ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో డాక్టర్ మల్లేష్ విద్యార్థులకు ఆరోగ్యం గురించి అవగాహన కలిగించారు. పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహశాస్త్రి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, సూపర్‌వైజర్ ప్రసాద్, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సిహెచ్ఓ అంజూమ్, ఏఎన్ఎంలు సుజాత, శాంత కుమారి, సాలమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, జ్యోతి, రామసుబ్బమ్మ, వేదామణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సివిఎన్ షో రూమ్‌లో సందడి చేస్తున్న సినీనటి అనసూయ

మైదుకూరులో సినీనటి అనసూయ సందడి

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు ఆర్‌టిసి బస్సు ప్రాంగణంలో నూతనంగా వెలసిన సివిఎన్ మౌళిక సిల్క్ షోరూమ్ ప్రారంభోత్సవానికి సినీ యాక్టర్, యాంకర్ అనసూయ భరద్వాజ్ విచ్చేయడంతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైదుకూరు ప్రాంతంలో సివిఎన్ షోరూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని మైదుకూరు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సినీ నటిని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు బస్టాండ్ ఆవరణకు చేరుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ షోరూం ప్రారంభించారు. మైదుకూరు ప్రాంత ప్రజలకు నాణ్యతతో కూడిన వస్త్రాలను తక్కువ ధరలకు అందజేయాలని ఆయన కోరారు. అనంతరం వన్నూరమ్మ పుస్తకాన్ని అనసూయకు రచయిత, చరిత్ర పరిశోధకులు, బొమ్మిశెట్టి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్ అందజేశారు. కార్యక్రమంలో షోరూం వ్యవస్థాపకులు వెంకటేష్, రమణ, టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనపాల జగన్, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో కొన్ని విద్యాలయాలు మద్యం షాపులు, గంజాయి నిలయాలు, డ్రగ్స్ కేంద్రాలు, అసాంఘిక శక్తుల అడ్డాలుగా తయారయ్యాయని తెలిపారు. దుష్ట సంస్కృతి టిడిపి కూటమి పాలనలో కూడా అదే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టీచర్లు అంటే విద్యార్థులు భయపడేవారు.. గౌరవించే వారని తెలిపారు. పస్తుతం సీన్ రివర్స్ అయిందన్నారు. రాయచోటి కొత్తపల్లి ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిపై విద్యార్థులు దాడి చేశారన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని విమర్శించారు. 6నెలలుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ లేక ఉన్నత విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. 660 అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించండి

పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని వాసవీ కాలనీలో మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. వాసవి కాలనీని శనివారం ఆయన సందర్శించారు. కాలనీలో ప్రవహిస్తున్న మురుగు నీటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోందన్నారు. కొందరి ఇళ్లల్లోకి కూడా మురుగునీరు వెళ్లడంతో వారు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. లేనిపక్షంలో సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తిరుపాల్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

MOTHER TERESA COLLEGE OF EDUCATION

(Approved by SRC,NCTE Bangalore & Affiliated to Yogi Vemana University, Kadapa)
BADVEL, Y.S.R.KADAPA District, A.P.
B.Ed Spot & Management Quota Admissions - 2024-2025 EDCET Code:THER

Applications are invited for Admission into B.Ed. Course 1. Mathematics 2. Physical Sicence, 3. Biological science 4. Social Science 5. English for the year 2024-2025. Eligibility: Degree pass with 50% for O.C. and above 40% for BC/SC/ST/PH in degree level. Application forms can collected from college for 09- 12-2024. Last date: Submission of applications 16-12-2024 selection will be made as per the APSCHE Guidelines.

Vacancy Position	Category A Seats=75 EWS-10	Category B Seats=25

Contact : 9848349885, 9441684458 PRINCIPAL

NEW MODEL COLLEGE OF EDUCATION

(Approved by SRC,NCTE Bangalore & Affiliated to Yogi Vemana University, Kadapa)
KADAPA, Y.S.R.KADAPA District, A.P
B.Ed Spot & Management Quota Admissions - 2024-2025 EDCET Code:NMSK

Applications are invited for Admission into B.Ed. Course 1. Mathematics 2. Physical Sicence, 3. Biological science 4. Social Science 5. English for the year 2024-2025. Eligibility: Degree pass with 50% for O.C. and above 40% for BC/SC/ST/PH in degree level. Application forms can collected from college for 09- 12-2024. Last date: Submission of applications 16-12-2024 selection will be made as per the APSCHE Guidelines.

Vacancy Position	Category A Seats=75 EWS-10	Category B Seats=25

Contact : 9848349885 PRINCIPAL

Vijaya Lakshmi College of Education (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
Devuni Kadapa Road, Kadapa

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:VLEK

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 74 EWS - 10	Category B Seats = 25

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

Deekshitha College of Education (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
Takkolu(V),Siddout(M), Kadapa

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:DKSK

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 75 EWS - 10	Category B Seats = 25

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

Sarada College of Education (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
Chinnachowk, Kadapa

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:SARD

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 38 EWS - 05	Category B Seats = 12

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

Dr.Penubala Penchalaiah College of Education (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
Rly Kodur,Kadapa

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:DPPR

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 75 EWS - 10	Category B Seats = 25

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

Sri Kalyani College of Education (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
Chinnarangapuram,Pulivendula,Kadapa

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:SKBP

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 75 EWS - 10	Category B Seats = 25

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

Geethanjali B.Ed College (B.Ed)

Recognized by NCTE, Banglore & Affiliated to Yogivemana University, Kadapa
VidyaNagar,Galivaripalli,Rajempet

B.Ed Spot & Management Quota Admissions EDCET Code:GABR

B.Ed Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and spot Admission seats(Category A&B left over & not reported student seats) Application forms can collect from College from 09.12.2024. Last date for submission of applications is 16.12.2024. Selection will be made as per the APSCHE guidelines.

Vacancy Position	Category A Seats = 75 EWS - 10	Category B Seats = 25

Eligibility: Candidate shall have obtained an aggregate of 50% of marks at degree/ PG Level Examination for OC and 40% of Marks in respect of BC and SC/ST.

PRINCIPAL

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి -ఎర్రగుంట్ల

పట్టణంలో రైల్వేస్టేషన్ సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం నాయకులు వి అన్వేష్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రొద్దుటూరు రోడ్డు వైపు వెళ్లేందుకు రైల్వేగేట్ ఉండేదని, రెండేళ్ల క్రితం రైల్వే అధికారులు దాన్ని మూయించి ప్రహరీ నిర్మించారని తెలిపారు. ఇది పట్టణం విడగొట్టిన విధంగా ఉందని, రాకపోకల నిమిత్తం ప్రకాష్ నగర్, రాణివనం, వినాయక నగర్, సుందరయ్య నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రైల్వే ప్రయాణికులు కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆం పిఎస్ నాయకులు సహదేవుడు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 2న బిజిఆర్ లాడ్జిలో జరిగిన రౌడీషీటర్ రాఘవేంద్ర హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి భక్తవ త్సలం తెలిపారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొద్దుటూరు టౌన్ ఆర్టీసీ రోడ్డు స్మశానం దగ్గర వారిని డిఎస్‌పి ఆదేశాలతో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో యనమల లోకేష్ రెడ్డి, వడ్ల షేక్ మూజీబ్, వేం పల్లి సునీల్‌కుమార్‌రెడ్డి ఉన్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సంజీవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ఎర్రగుంట్ల : ముద్దనూరు రోడ్డులో గత బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హుస్సేన్‌వలి (50) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

ప్రజాశక్తి - వేముల

వేముల ప్రధాన రహదారిపై స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఆగి ఉన్న లారీని బైక్ బలంగా ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. తొండూరు మండలం మడూరు గ్రామానికి చెందిన మిద్దె విశ్వనాథ్ తన బంధువుల గ్రామమైన గొందిపల్లెకు పులివెందుల నుంచి బైకుపై వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వ్యక్తిని స్థానికులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

విభిన్నప్రతిభావంతులకు దుస్తులు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

దివంగత వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శనివారం భాకరాపురంలోని జార్జిరెడ్డి స్మారక ఐటిఐ కళాశాల ఆవరణలో సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, కుటుంబ సభ్యులు 50 మంది విభిన్నప్రతిభావంతులకు దుస్తులు పంపిణీ చేశారు. కళాశాల కార్యాలయంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కళాశాల సిబ్బందికి దుస్తులు బహూకరించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా డిగ్రీ కళాశాల రోడ్డులోని వైఎస్ సమాధుల తోటలో ఉన్న జార్జిరెడ్డి సమాధికి భార తమ్మ, వివేకా సతీమణి వైఎస్ సౌభాగ్యమ్మ, జార్జిరెడ్డి సోదరుడు వైఎస్ సుధీకర్‌రెడ్డి, కుమారుడు వైఎస్ సునీల్‌రెడ్డి, కోడలు కులశ్రీరెడ్డి, మనుమడు వైఎస్ సాహిల్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి, పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘననివాళి అర్పించారు. విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, జగన్ వ్యక్తిగత సహాయకులు రవిశేఖర్, ఎస్టేట్ మేనేజర్ వెంగ మునిరెడ్డి, మధు, వైఎస్సార్ ఫౌండేషన్ జనార్దన్ రెడ్డి, పార్నపల్లె నాయుడు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల : వేములలోని వేల్పుల సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆ పరిధిలోని యుసిఐఎల్ ఫీడర్, బెస్తవారిపల్లె ఫీడర్, భ్రమరాంబ ఫీడర్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఆయా గ్రామ ప్రజలు, రైతులు గమనించి విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని జెఇ శ్రీనివాసులు కోరారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, KADAPA

O.S.No. 486 /2024

IDBI Bank Limited, Rep. by its Branch Manager, Kadapa. **...Petitioner**

Vs

S.L.N Enterprises, rep., by its proprietress, Smt. Narapureddy Vijaya Lakshmi, W/o. N. Raja Sekhar Reddy, R/o. door No. 38/177, Ramanjaneyapuram, YSR Circle, Kadapa City, Y.S.R Kadapa District. **...Defendant**

NOTICE

The above referred the plaintiff bank has filed a suit for recovery amount in O.S. No. 486/2024, in the above court and same is posted for your appearance on 23.12.2024, at 10:30 A.M, if you are not appear before the Hon'ble Court, the Hon'ble court will take appropriate steps against you.

//By Order of the Hon'ble Court//

G.VENKATESWARA REDDY
Advocate,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

E.P.No. 71/2022
O.S.No. 807/2019

P.Savithramma, W/o Late Nagi Reddy, Hindu, aged about 53 years, Home Maker, Residing at D.No.1/350, Maruthi Nagar, Kadapa City & District. **...D.Hr/Plaintiff**

Vs

P. Sher Khan, S/o P.Mahaboob Khan, Muslim, Aged about 50 Years, Residing at D.No.4/280-1, Nagarajupet, Kadapa City- District. **...J.Dr./Defendant**

NOTICE

పై తెలిపిన EP (Exceution Petition) దావా నందు పై రాజశ్రీ కోర్టు వారి ఆదేశం మేరకు ప్రతివాదులు/J.Dr. అయిన మీరు హాజరగుటకు మీ ఆక్షేపణలు తెలియజేయుటకు 26.12.2024వ తేదీన వాయిదా వుంటూయున్నది. కావున మీరు 26.12.2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై రాజశ్రీ కోర్టు నందు మీరు స్వయము గా గానీ, వకీలు ద్వారాగానీ మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

T.MOHAN KRISHNA, DUGGARAJU ARAVIND, Y. KISHORE
Advocates, Kadapa.